# 6

# మనము నమ్మినట్లే నడుచుకోవడము

# (1:19-27)

గ్రహింపగల పదముల చేత సొలొమోను ప్రసంగి 6ను యిలా ప్రారంభిస్తున్నాడు: "సూర్యునిక్రింద దురవస్థ యొకటి నాకు కనబడెను, అది మనుష్యులకు బహు విశేషముగా కలుగుచున్నది" (ప్రసంగి 6:1). ఈ పదముల చేత మన పాఠమునకు సరియైన పరిచయము కనబడుచున్నది, క్రీస్తు సంఘమునందు పాపము ప్రస్తుతము, మరియు యాకోబు కాలములోను ఉన్నది. మన చుట్టూ ఉన్న లోకమునందు ఈ పాపము మన ప్రభావమును కుంటుపరుస్తున్నది. అది మన ప్రభావమును తటస్థం చేసి మనకు తెలిసిన ప్రజలపై నిస్సారముగ చేయును. అది ఒక విడాకుల సమస్య, అది భర్తలు మరియు భార్యల మధ్య కాదు. మన సిద్ధాంతము మన ప్రవర్తనల మధ్య, మనము వినుటకు మరియు చేయుటకు మధ్య, మనము ఏమి నమ్ముచున్నామో మరియు ఎలా నడుచుకొంటున్నామో అనువాటి మధ్యగల విడాకుల సమస్య. ఈ సమస్యల కష్టనష్టములను అప్పటికే చర్చించాడు. కాని యిప్పుడు తన పత్రిక యొక్క ప్రాథమికమైన ఉద్దేశమును వివరించుచున్నాడు: *మనము జీవించే మరియు నడుచుకొనే జీవిత మార్గములో విశ్వాసము మార్పును తెస్తుంది.*

ఒక విషయమునందు నమ్మకముంచుచున్నామని చెప్పి మరొక విషయమును అనుసరించేవారిని, చెప్పువారిని పరిశీలించినప్పుడు, వారిని మనము వేషధారులని అంటాము. "వేషధారులు" అనే మన ఇంగ్లీషు పదము, ఒక భాగము లేదా వేదిక మీద ఒక పాత్రను చేయుటను గ్రీకు పదముతో సూచించబడినది. ఎందుకు అని ఎవరూ వివరించలేరు, కాని వేషధారణ అనునది ఎక్కువగా మతపరమైన విషయాలలో తరుచుగా కనుగొనబడుచున్నట్టు తెలియుచున్నది. ఆదివారమున చర్చికి వెళ్ళుచూ మరియు అన్ని విషయాలలో పాల్గొనుచూ ఉండినప్పటికి మిగిలిన ఆరు రోజులలో పాపముతో కూడిన జీవితములో ఉండు ఒకరిని అందరు ఎరిగియుంటారు. వారి జీవితములో ఏ విధమైన విధేయత లేకుండా వారి పెదవులనుండి వచ్చు ప్రకటనలను గూర్చి (లూకా 6:46) యేసు ప్రజలకు చెప్పాడు.

ఒకరు జీవించే మార్గములో అతని ఆలోచనలయందు, అతని నిలకడలేని స్థితియందు, అతని భాషయందు, అతని అలవాట్లయందు, స్నేహితులను ఎన్నుకొనే అతని ఎన్నికయందు ఇలాంటి విషయాలలో నిజమైన విశ్వాసము ఒక వ్యత్యాసమును ఏర్పరచునని యాకోబు పత్రిక స్పష్టముగా తెలుపుచున్నది. మన ఆత్మీయతను చాటుట విషయం కాదు; మన జీవితము యొక్క నియంత్రణను మన ప్రభువైన యేసు యొక్క చిత్తమునకు అప్పగించడమే యిక్కడ విశేషమైన సంగతి.

1:19-27నందు, మనము జీవించే జీవిత మార్గములో విశ్వాసము ఖచ్చితముగా ఒక ప్రత్యేకతను కనపరచాలని పరిశుద్ధాత్మ ద్వారా యాకోబు మూడు సందర్భములలో స్పష్టముగా తెలుపుచున్నాడు.

## ఆవేశము మరియు నాలుక (1:19, 20)

ఒక వ్యక్తికి, తన ఆవేశమును, నాలుకను అదుపులో పెట్టుకొనే విషయములోగల సామర్థ్యం అతని విశ్వాసము, జీవితములపట్లగల సమతూలనమును తెలుపుటకు మంచి పరీక్షగా నిలబడును. నీ ఆవేశమును నీవు అదుపుచేసుకొనగలవా? నీ నాలుకను ఎప్పుడు జాగ్రత్తగా ఉంచుకొనవలెనో నీకు తెలుసునా? ఆవేశమునకు మరియు ఒక పదునైన నాలుకకు పేరు పొందిన ఒక వ్యక్తి క్రైస్తవుడుగా తన గౌరవమును అధికము చేసుకొనలేడు. అందువలన యాకోబు చెప్పుచున్నాడు, "నా ప్రియ సహోదరులారా, మీరిసంగతి ఎరుగుదురు గనుక ప్రతి మనుష్యుడు వినుటకు వేగిరపడువాడును, మాటలాడుటకు నిదానించువాడును, కోపించుటకు నిదానించువాడునై యుండవలెను" (యాకోబు 1:19, 20).

ఈ లక్షణములన్నిటిని యాకోబు ఒకే ఒక పరిస్థితికి ముడివేస్తున్నాడు. ఒక వ్యక్తి కోపము తెచ్చుకొని అతడు వినవలసినప్పుడు మాట్లాడుటను, నీవు ఎంత తరచుగా చూస్తున్నావు? మతపరమైన అంశములో అది సంభవించినప్పుడు ఆ ఓటమి ఒక ప్రత్యేక గుర్తింపుపొందును. శతాబ్దాలుగా క్రీస్తును సరిగా అనుసరించని క్రైస్తవుని వెక్కిరించడము అపహాసించడము జరుగుతూనే ఉన్నాయి. మన పునరుద్ధరణ ఉద్యమం మరియు దానిని గూర్చి తరుచుగా చేయు విమర్శనను గూర్చి ఆలోచించుము. మనము విమర్శనకు లోనైనప్పుడు నీవు ఎలాగు స్పందించుదువు? అది మనకు కోపము కలిగించునా? మరియు వారిని "మాట్లాడకుడి" అని చెప్పునట్లు ఆదేశపరచునా? మరియు అతనిని "చల్లపరచుట" అనునది బహుశ సహజమైనది మరియు చేయుటకు సులువైనది, కాని అలా చేయడం మంచి విషయము కాదు. మనయొక్క విశ్వాసము నిజముగా ఒక వ్యత్యాసమును కనపరచును కనుక "వినుటకు వేగిరపడువారముగా, మాటలాడుటకు నిదానించువారముగా" ఉండమని (1:19) యాకోబు చెప్పుచున్నాడు.

## శిరస్సు మరియు హృదయము (1:21)

సువార్త ప్రకటించబడినప్పుడు, వేరువేరు స్పందనలు వస్తాయి. ఏథెన్సు తత్వవేత్తలు "హేళన చేసారు" (అపొస్తలుల కార్యములు 17), కాని పెంతుకొస్తు దినమున మూడువేలమంది సువార్తను ఒప్పుకొని అంగీకరించారు (అపొస్తలుల కార్యములు 2). "శుభవార్త" ప్రకటిస్తుండగా ఎందుకు అలాంటి వ్యత్యాసములున్నవి? ఆ వ్యత్యాసములు సువార్తనందు లేవు; కాని యేసు విత్తువానిని గూర్చిన ఉపమానములోను (లూకా 8:4–15) చెప్పినట్టుగా దేవుని వాక్యమును వినువారిలో వ్యత్యాసము అనేది నిలిచియుంది.

"ఆచరణయోగ్యమైన క్రైస్తవ్యము" అనే ఈ పత్రికలో, క్రైస్తవుని అనుదిన జీవితములో వాక్యము తెచ్చు మార్పులపై యాకోబు నొక్కి చెప్పాడు. దేవుని వాక్యమును స్వీకరించుట 1:21లోని అంశమైయుంది. వాక్యము "రక్షించుటకు" శక్తిగలది, కానీ క్రైస్తవులు వాక్యమును తన హృదయములో "నాటబడుటకు" (లోతుగా వేరుపారునట్లు) అనుమతించినప్పుడు మాత్రమే అది సాధ్యము.

వాక్యమును ఎక్కువగా స్వీకరించే ఒక హృదయమును ఎట్లు సృష్టించగలము? ఈ వచనమునందు వాక్యమును సరియైన క్రమములో మరియు ప్రభావముతో స్వీకరించే హృదయం రెండు ముఖ్యమైన లక్షణాలతో గుర్తించబడుతుంది. మొదట "సమస్త నైతికమైన దుర్నీతి

మరియు వ్యాపించుచున్న చెడునుండి తప్పించబడుట." కొందరు తమ హృదయములలో వాక్యము "నాటబడుటకు" అనుమతించుటలో విఫలమగుదురు; ఎందువలననగా వారి హృదయములో వాక్యమునకు చోటు లేదు. పాత జీవితమునుండి వారు సంపూర్ణంగా మారుమనస్సు పొందలేదు. గత పాత జీవితములో మిగిలిన పాప విషయములనుండి అతను విడిపింపబడనంతవరకు ఒక వ్యక్తిలో సమర్పణ మరియు క్రైస్తవ లక్షణములను ఏర్పరచుటలో సువార్త దాని ప్రభావమును ఆ వ్యక్తి పై కలిగియుండదు. రెండవది, ఒకడు ఖచ్చితముగా "వినయ మనస్కులై" సువార్త యొక్క గద్దింపును మరియు సలహాను స్వీకరించాలి. కొందరు వారికిష్టమైన పాపము చేస్తున్నప్పుడు బైబిల్ వారిని గద్దించినచో వారు కోపగించుకొందురు మరియు ఆ సందేశమును తన వద్దకు తెచ్చిన ఆ ప్రసంగికుని అవమానించెదరు. ఒక మార్గమునుండి తనకు తానుగా బయటకు వచ్చి మరియు దేవుని వాక్యము ద్వారా అతని జీవితమును నడపించుటకు దేవునికి అవకాశమును కలిగించునంత వరకు ఒక క్రైస్తవుడు తాను ఎలాగ ఉండవలెనో ఆలాగున ఉండలేడు. వినయము మరియు పవిత్రత మంచి ఫలించు హృదయము యొక్క అంశములు మరియు అలాంటి లక్షణముల చేత అమర్చబడిన ఒక వ్యక్తి యొక్క హృదయము ఆత్మ సామర్థ్యములో మరియు నిర్మాణములో ఎదుగును.

## నడక మరియు పని (1:22–27)

సువార్త యొక్క సత్యముల వలన ప్రయోజనములు కలుగునట్లుగా స్పష్టమైన పనులుగా మార్చబడాలి. ఒక ఆరాధనకు హాజరగుట మరియు ఒక ముఖ్యమైన సత్యము గూర్చిన పాఠములను క్లుప్త అవగాహనతో వినుట ఫలితముగా ఒకని యొక్క వాస్తవమైన ప్రవర్తనలో ఒక మార్పును తేకపోతే వాటికి విలువ ఉండదు. నేను ఒక సువార్తికునిగా పనిచేసిన ఒక సంఘమునందు, గట్టిగా, నేరుగా, బొటన వ్రేలు ముద్ర మరియు "నిత్యాగ్ని మరియు గంధకము" లక్షణములు కలిగిన ప్రసంగాలను చాలా యిష్టపడే ఒక వ్యక్తిని కలిసాను. అతను వెనుక ద్వారమునొద్దకు వచ్చి, అది అతనినే నేరుగా దృష్టి పెట్టబడినట్లుండినను అలాంటి ఆ పాఠము అతను ఎంతగా యిష్టపడ్డాడో చెప్పేవాడు. అది అప్పుడప్పుడు నా మనస్సును తాకుతుంటుంది. "మార్పు యొక్క రుజువును అతను ఎప్పటికి ప్రదర్శించక పోయినప్పటికి అలాంటి ప్రత్యేక పాఠములను అతను ఎందుకు యిష్టపడుచున్నాడు?" ఒక రోజు నేను దానిని కనుగొన్నాను; అతని మెడ వంచి దానిని స్వీకరించాలని ఆలోచిస్తే ఆయన సరి అయ్యేవాడు. ఇదే విషయాన్నే యాకోబు చెప్పుచున్నాడు, "మీరు వినువారు మాత్రమైయుండి మిమ్మును మీరు మోసపుచ్చుకొనకుండ, వాక్యప్రకారము ప్రవరించువారునై యుండుడి" (యాకోబు 1:22).

వాక్యమునకు మనము ఉంచవలసిన విధేయత యొక్క అవసరతను వ్యక్తపరచుటయందు, యాకోబు మూడు విషయాలను ఏర్పర్చాడు. మొదటిది, విని మరియు మరచిపోయే మనుష్యుని లక్షణమును 23 మరియు 24 వచనములలో అతను ఉదాహరణగా చెప్పియున్నాడు. ఒక వ్యక్తి అద్దములో చూచుకొని, వెను "వెంటనే" తాను ఎలా కనిపిస్తున్నాడో మరచిపోయే ఒక వ్యక్తిని నీవు ఊహించగలవా? ఒకరు వాక్యమును వింటూ మరియు వెంటనే దానిని మరచిపోవుటను ఊహించడము యాకోబునకు బహుశ కష్టమైయుంటుంది. వేషధారులు విని, విన్నది సత్యమని తలనాడిస్తూ, ఆ సత్యాన్ని ఒప్పుకున్నానని ప్రకటిస్తాడు కాని వెంటనే

తనకు నచ్చినటువంటి మార్గములో జీవించుటకు వెళ్ళును, అతను అలా చేయడంలో అప్పుడే విన్న సత్యమును అతను ధిక్కరించాడు. రెండవది, 25వ వచనములో, దేవుని వాక్యమునకు విధేయుడైన వారికి దేవునిచే ప్రమాణము చేయబడిన ఆశీర్వాదమొకటుందని యాకోబు చెప్పుచున్నాడు. ఆ ఆశీర్వాదమేమనగా, 21 వచనములో చెప్పబడిన రక్షణ అయినట్లుగా స్పష్టముగా కనబడుచున్నది. చివరిగా, విధేయత యొక్క రెండు సంగతులను గూర్చిన దానితో యాకోబు ముగించుచున్నాడు – వారి యొక్క వినుట మరియు చేయుట కొరకైన రెండు సవాళ్ళు. మొదటిది, 26వ వచనములో యాకోబు "ఎవడైనను నోటికి కళ్లెము పెట్టుకొనునా?" అని అడుగుచున్నాడు. నాలుక వారికి కలిగించిన సమస్యను గూర్చి యెరిగియున్నాడు; కావున, మన విశ్వాసము మన నాలుక కొరకు ఏదో ఒకటి చెయ్యాలని అతను మరలా వివరించుచున్నాడు. రెండవది, అతను తెలుసుకోవాలనుకొంటున్నాడు, 26వ వచనమందు, మనము ఉత్సాహముతో అవసరతలో ఉన్నవారిని ఆదరిస్తే, మన సహవాసము "ఎందుకు" మరియు "ఎలా" యితరులకు *సహాయం* చేయాలని చాలా ఎక్కువగా వాదించింది! అనగా మనము పేదవారిని మరచిపోయియున్నాము! అవసరములలో ఉన్నవారిని మనము నిర్లక్ష్యము చేసినట్లైతే మనము చాలా చెడ్డవారమైన వేషధారులుగా ఉందుము, ఎందుకంటే మన దేవుడు ఎల్లప్పుడు వారిని గూర్చి ఆలోచన చేస్తున్నాడు. ప్రజల యొక్క అవసరములను తీర్చిన యేసును మనము మాదిరిగా అనుసరించవలయును. యేసు ప్రజలను ప్రేమించాడు మరియు వారి అవసరములను తీర్చుటకు దూరంగా వెళ్ళాడు. కార్యరూపము దాల్చిన ఆయన ప్రేమవలన ఆయన బోధలోని సందేశమును ఆసక్తితో వినునటవలన లాభము కలిగినది – మనము తక్కువేమి చేయము.

## ముగింపు

పితరులైన ఇశ్రాయేలీయుల యొక్క గొప్ప పాపము ఏమనగా వారి యొక్క మతమును అలవాటుగా మరియు ఆచారకర్మగా తగ్గించారు. వారు ప్రవర్తించవలసిన విషయములను నిర్లక్ష్యము చేసారు మరియు దాని బాహ్య పద్ధతులను వెంబడించారు. మీకా ప్రవక్త, దాని గూర్చిన యెహోవా అభిప్రాయమంతటిని యిచ్చాడు:

> ఏమి తీసికొని వచ్చి నేను యెహోవాను దర్శింతును? ఏమి తీసికొని వచ్చి మహోన్నతుడైన దేవుని సన్నిధిని నమస్కారము చేతును? దహనబలులను ఏడాది దూడలను అర్పించి దర్శింతునా? వేలకొలది పొట్టేళ్లను వేలాది నదులంత విస్తారమైన తైలమును ఆయనకు సంతోషము కలుగచేయునా? నా అతిక్రమమునకై నా జ్యేష్ఠపుత్రుని నేనిత్తునా? నా పాపపరిహారమునకై నా గర్భ ఫలమును నేనిత్తునా? మనుష్యుడా, యేది ఉత్తమమో అది నీకు తెలియజేయబడియున్నది; న్యాయముగా నడుచుకొనుటయు, కనికరమును ప్రేమించుటయు, దీనమనస్సుకలిగి నీ దేవుని యెదుట ప్రవర్తించుటయు, ఇంతేగదా యెహోవా నిన్నడుగుచున్నాడు (మీకా 6:6–8).

దేవుని స్వభావము మారలేదు; ఆయన యిప్పటికి వేషధారణను అసహ్యించుకొనుచున్నాడు. మన విశ్వాసం సజీవంగా ఉండాలని ఆయన కోరుచున్నాడు.